పారిశుద్ధ్యం అధ్వానం

- అడుగడుగునా చెత్త కుప్పలు
- డ్రైయినేజీల్లో నిలిచిపోయిన మురుగు
- దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు


35వ వార్డులో..


33వ వార్డులో మురికి కాలువలో పేరుకుపోయిన చెత్త

ఆర్మూర్‌టౌన్‌: ఆర్మూర్ పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. ఎక్కడ చూసినా చెత్తకుప్పలు.. ప్రవహించని మురుగు కాల్వలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పారిశుద్ధ్యంపై శ్రద్ధ పెట్టాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. డ్రెయినేజీల్లో మురుగు నిలిచిపోవడంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. ప్రజలు డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధుల భయంతో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

రోడ్లపైనే చెత్తాచెదారం

పట్టణంలోని ప్రధాన రహదారులు, కాలనీల్లో చెత్త డబ్బాలు లేకపోవడంతో రోడ్లపైనే చెత్తను వేస్తున్నారు. మురుగు కాలువలు పూర్తిగా నీటితో నిలిచిపోవడంతో దుర్వాసన వస్తోంది. ఈ విషయమై స్థానికులు మున్సిపల్ అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు.

జ్వరాలతో ఆందోళన

రాత్రి వేళలలో దోమల ఉధృతి పెరిగి ప్రజలకు నిద్ర లేకుండా చేస్తోంది. చిన్న పిల్లలు, వృద్ధులు డెంగీ, మలేరియా, వైరల్ ఫీవర్ బారిన పడుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో చేరి చికిత్స పొందుతున్నారు.

పరిశుభ్రతపై దృష్టి కరువు

మున్సిపల్ అధికారులు ఇంటి పన్ను వసూలుకే పరిమితం అవుతున్నారే తప్ప పట్టణ పరిశుభ్రతపై దృష్టి పెట్టడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి కాలనీల్లో పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి

పట్టణంలోని పలు కాలనీల్లో మురికి కాలువలు చెత్తాచెదారంతో పేరుకుపోయాయి. దీంతో మురికినీరు డ్రెయినేజీల్లో నిలుస్తోంది. దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. అధికారులు స్పందించి పారిశుద్ధ్యం నిర్వహణపై దృష్టిపెట్టాలి.

– రాజుబాయి, కాలనీవాసి, ఆర్మూర్

క్లుప్తంగా

ఆస్తి పన్ను వసూలు పరిశీలన



బోధన్‌టౌన్‌: పట్టణంలోని రాకాసీపేట్‌లో మున్సిపల్ సిబ్బంది చేపడుతున్న ఆస్తి పన్ను వసూలును మున్సిపల్ ప్రత్యేకాధికారి వికాస్ మహతో మంగళవారం పరిశీలించారు. సిబ్బందిని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంద శాతం పన్ను వసూలు చేయాలని అధికారులు, సిబ్బందికి సూచించారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో



మాక్లూర్: మాక్లూర్ ఎంపీడీవోగా జి లక్ష్మారెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. సుదీర్ఘకాలంగా ఇన్‌చార్జి పాలనలో ఉన్న కార్యాలయంలో ఎంపీడీవోగా లక్ష్మారెడ్డి బాధ్యతలు చేపట్టడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు మోహన్ ఆధ్వర్యంలో కార్యదర్శులు ఎంపీడీవోకు స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీవో టి శ్రీనివాస్, కార్యదర్శులు ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన



కమ్మర్‌పల్లి: మండలంలోని కోనాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై హెచ్‌ఎం రామ్‌ప్రసాద్ అవగాహన కల్పించారు. పదో తరగతి తర్వాత సాంకేతిక విద్య పాలిటెక్నిక్, ఐటీఐ, ఒకేషనల్ కోర్సులు, అగ్రికల్చర్ పాలిటెక్నిక్, హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులతో స్వయం ఉపాధి కోర్సులు చేస్తే త్వరగా ఉపాధి పొందవచ్చని సూచించారు. కోర్సులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉంటే భవిష్యత్‌ను ఉత్తమంగా తీర్చిదిద్దుకోవచ్చని పేర్కొన్నారు.

పడగల్‌లో ప్రపంచ క్యాన్సర్ డే

వేల్పూర్: పడగల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ డేను మంగళవారం నిర్వహించారు. క్యాన్సర్‌ను జయించి, ఎందరో క్యాన్సర్ రోగులకు ధైర్యం చెప్పిన మాజీ ఎంపీటీసీ సభ్యురాలు వెల్మల విమలను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చెరుకు పృథ్వీరాజ్, కోశాధికారి నారాయణగౌడ్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడగల్ సురేశ్, చెన్నరవి, విజయానంద్, దయాశీల్, పుణ్యరాజ్, రామాగౌడ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన



ఆర్మూర్‌టౌన్‌: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో అంగన్‌వాడీ కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ రాజు మంగళవారం పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న హాజరు పట్టిక, రేషన్ పంపిణీ, వండిన ఆహారాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు తప్పనిసరిగా పౌష్టికాహారం అందించాలన్నారు.

మోస్రాలో..

వర్ని(మోస్రా): మోస్రా మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తహసీల్దార్ మారుతి పరిశీలించారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని సిబ్బందికి సూచించారు. చిన్నారుల కోసం వండుతున్న వంటలను పరిశీలించారు. అంగన్‌వాడీ నిర్వాహకురాలు పుష్పలత, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో అక్షరాభ్యాసం

ఆర్మూర్‌టౌన్‌: పట్టణంలోని జిరాయత్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వెంకట రమణమ్మ హాజరై చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు.అంగన్‌వాడీ టీచర్ ఎ స్వేరు రాణి, చిన్నారులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల అరెస్ట్

బోధన్ రూరల్: సాలురా, బోధన్ మండలాల్లోని మాజీ సర్పంచులను బోధన్ రూరల్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. మంగళవారం రాష్ట్రంలోని మాజీ సర్పంచులు అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వగా పోలీసులు వారిని తెల్లవారుజామున ముందస్తుగా అరెస్టు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్నా పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తోందని మాజీ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

లింగ వివక్షను రూపుమాపాలి


బాలికలకు బహుమతులు అందజేస్తున్న అధికారులు

కమ్మర్‌పల్లి: లింగ వివక్షను రూపుమాపినప్పుడే సమాజంలో ఆడపిల్లకు గౌరవ మర్యాదలు పెరుగుతాయని ఐసీడీఎస్ సీడీపీవో స్వర్ణలత పేర్కొన్నారు. కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమంలో సీడీపీవో పాల్గొని మాట్లాడారు. బాలికల హక్కులు, చట్టాల గురించి వివరించారు. బాల్య వివాహాలు, పోక్సో చట్టం, హెల్ప్‌లైన్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సోషల్ మీడియా ప్రభావం పలు అంశాలపై వివరించారు. బాలికలకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఏసీడీపీవో జ్ఞానేశ్వరి, సూపర్‌వైజర్ గంగహంస, సౌమ్య, సునీత, హెచ్‌ఎం రాజన్న తదితరులు పాల్గొన్నారు.

హోటళ్లను తనిఖీ చేసిన అధికారులు


హోటల్‌ను తనిఖీ చేస్తున్న అధికారులు

ఆర్మూర్‌టౌన్‌: పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో పలు హోటళ్లు, బేకరీలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో పరిశుభ్రత, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగంపై మున్సిపల్ అధికారులు మంగళవారం తనిఖీలు చేపట్టారు. పలు దుకాణాల ట్రేడ్ లైసెన్స్‌లను తనిఖీ చేసి, లైసెన్స్ లేనివారికి నోటీసులు జారీ చేశారు. హోటళ్లు, బేకరీలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు పరిశుభ్రతను పాటిస్తూ, నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని సూచించారు. తనిఖీల్లో అధికారులు శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, పర్యావరణ ఇంజినీర్ పూర్ణమౌళి, వార్డు ఆఫీసర్ పృథ్వీరాజ్, సిబ్బంది అక్షయ్, రాము, నర్సయ్య, ప్రశాంత్, రవి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాధికారత సాధించాలి


మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

పెర్కిట్: మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలతో ఆర్థిక సాధికారత సాధించేందుకు కృషి చేయాలని ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు సూచించారు. మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో మంగళవారం మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పది మంది మహిళలు ఒక గ్రూపును ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమావేశంలో మెప్మా టీఎంసీ ఉదయశ్రీ, సీవో రాజ లింగం, ఆర్పీలు పాల్గొన్నారు.

ఘనంగా తానాజీ జయంతి


తానాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న కాలనీవాసులు

బోధన్: ఛత్రపతి శివాజీ సైన్యంలో వీర సైనికుడు తానాజీ జయంతిని పట్టణ కేంద్రంలోని పాన్‌గల్లీ వాసులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బోధన్‌కు చెందిన ఛత్రపతి శివాజీ సైన్యం వ్యవస్థాపకుడు పసుపులేటి గోపికిషన్ హాజరయ్యారు. తానాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. యువత తానాజీని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కాలనీవాసులు భీములు, రాజు, శ్రీను, సన్నీ, చిన్న, రాజు, శివ, చింటు, ఈశ్వర్, నారాయణ, గంగాధర్, నవీన్, సునీల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పోరాటం


హెచ్‌ఎం గంగాధర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

రుద్రూర్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తామని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి అన్నారు. కోటగిరి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల ఎల్‌ఎఫ్‌ఎల్ హెడ్ మాస్టర్ గంట్ల గంగాధర్ మంగళవారం నిర్వహించిన ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అంగ వైకల్యాన్ని జయించి 39 ఏళ్ల పాటు గంగాధర్ ఉద్యోగ నిర్వహణ అంకితభావంతో నిర్వహించి ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. అనంతరం గంగాధర్ దంపతులను పీఆర్టీయూ నాయకులు, ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవోలు ఎస్ శ్రీనివాస్ రావు, లోల శంకర్, నాగనాథ్, పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు బర్ల సాయిలు, ఉదయ్ చందర్, జిల్లా, రాష్ట్ర బాధ్యులు ఇల్తెపు శంకర్, శానం సాయిలు, గంగోని శంకర్, హర్షద్, రవీందర్, సుధీర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

■ వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం



రెంజల్: మండలంలోని కళ్యాపూర్‌లో మంగళవారం వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని ఆలయంలో నవగ్రహ విగ్రహ పునఃప్రతిష్ఠించిన అయ్యవార్లు ఆలయంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. పండితులు కల్యాణం నిర్వహించగా మహిళలు స్వామి వారికి ఒడి బియ్యం అందించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గాండ్ల నాగరాజు, బాలయ్య, కిన్నెర మోహన్, గంగోనె శంకర్, ఒడ్డెక్క మోహన్, జల్లయ్య, మైని మోహన్, కాశం సాయిలు, నిరంజన, పోతన్న, శ్రీనివాస్, లక్ష్మణ్, గంగాధర్ పాల్గొన్నారు.

వేంపల్లిలో..

బాల్కొండ: ముప్కాల్ మండలం వేంపల్లిలో వేంకటేశ్వర స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ, వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



■ ఘనంగా గణపతి విగ్రహ ప్రతిష్ఠాపన

పెర్కిట్: చేపూర్‌లో మాదిగ సంఘం ఆధ్వర్యంలో గణపతి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ సంఘం సభ్యులు మంగళహారతులతో గణపతి విగ్రహాన్ని గ్రామ వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో ఇందూర్ నవీన్, దాసరి శ్రీకాంత్, సాట్ల గంగ సాయన్న, కొనింటి రాందాస్, జన్నెపల్లి సాయన్న, దాసరి శ్రీనివాస్, నూత్పల్లి గంగాధర్, బొబ్బిలి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

■ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

బాల్కొండ: ముప్కాల్ మండలం నల్లూర్‌లో భారీ ఆంజనేయ స్వామి విగ్రహానికి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయకుడు సంతోష్ భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

■ భక్తి శ్రద్ధలతో శత మహాచండీ యాగం

నందిపేట్: మండలంలోని చౌడమ్మ కొండూర్‌లోని చౌడేశ్వరీ ఆలయంలో శత చండీయాగ కుంభాభిషేకం మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గ్రామంలోని దంపతులతో చండీహోమం చేశారు. కార్యక్రమంలో అర్చకులు రామకృష్ణ, రాజేశ్వర్ శర్మ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

■ వైభవంగా రథ సప్తమి వేడుకలు

బోధన్: పట్టణంలోని రాకాసీపేటలో ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో రథ సప్తమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో తోకల సాయన్న, పోశెట్టి, సంతోష్ గౌడ్, యేశాల రవీందర్, బిల్ల శంకర్, రాచప్ప మహరాజ్, శివప్ప, రాచప్ప, వినోద్, భక్తులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు ముస్తాబైన లక్ష్మీనృసింహుడు

- నేటి నుంచి 13 వరకు ప్రత్యేక పూజలు
- తరలిరానున్న భక్తులు
- ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు


ఆలయ ముఖద్వారం



ఎడపల్లి: దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన ఎడపల్లి మండలంలోని జానకంపేట సమీపంలోని శ్రీలక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో నేటి నుంచి 13 వరకు స్వామి వారి మహోత్సవాలు జరుగనున్నాయి. ఆలయ కమిటీ భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఆలయం చుట్టూ ఎత్తైన కొండలు ఆ మధ్యలో అష్టముఖి కోనేరు పక్కనే శివాలయం, మరో పక్కన హనుమాన్ మందిరం ఉంది. ఈ 5 నుంచి 7 వరకు ద్రవిడ ప్రబంధ పారాయణం, అధ్యయన ఉత్సవం, 8న అంకురార్పణ, పుణ్యహవచనం, మాతృకపూజ, రక్షాబంధనం, 9న శాల పు రతిష్ఠ, వాస్తు హోమం, ధ్వజారోహణం యజ్ఞం, 10న స్వామి వారి కల్యాణం, 12న రథోత్సవం, భజన పోటీలు, 13న చక్రతీర్థం, కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

ఆలయ చరిత్ర..

లక్ష్మీనృసింహ స్వామి ఆలయాన్ని 3వ శతాబ్దంలో జైనులు స్వామి వారిని దర్శించుకొని ఆలయ నిర్మాణం చేపట్టినట్లు ఆధారాలు ఉన్నాయి. దుష్ట శిక్షణ శిష్టరక్షణార్థమై భక్తులను రక్షించుకోవడానికి భక్త ప్రహ్లాదుని తండ్రి హిరణ్యకశిపుడిని కడపపై నరసింహ స్వామి చేతి గోళ్లతో సంహరించారు. అక్కడి నుంచి అదే ఉగ్రస్వరూపంతో దండకారణ్యంలో సంచరిస్తూ గ్రామ సమీపంలోని కొండ పైకి రాగానే అలసిపోయి సేద తీరారని ప్రతీక. దక్షిణ భారతదేశంలోని ఏకైక అష్టముఖి కోనేరు ఈ క్షేత్రంలో ఉంది. ఏళ్ల నాటి శనిదోషం, సంతానం కోరేవారు, రోగాలతో బాధపడుతున్న వారు ఈ పుష్కరిణిలో స్నానం ఆచరించి ప్రదక్షిణలు చేస్తే తొలగిపోతాయని భక్తుల నమ్మకం.

వరిలో తడి, పొడి విధానంతో నీటి ఆదా


రైతులకు పైపులను అందజేస్తున్న వ్యవసాయాధికారి

వేల్పూర్: వరిలో తడి, పొడి విధానం పాటిస్తే సాగు నీరు ఆదా అవుతుందని మండల వ్యవసాయాధికారి శృతి పేర్కొన్నారు. రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వేల్పూర్‌లోని రైతు వేదికలో వరి పంటలో నీటి యాజమాన్యంపై రైతులకు నిర్వహించిన శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. రెడ్డీస్ ఫౌండేషన్ ద్వారా అందించే కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధి చింత శ్రీనివాస్ క్షేత్రస్థాయిలో అవగాహనతో పాటు రైతులకు ఏడబ్ల్యూడి పైపులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఏఈవోలు తిరుమల, సాయిరాం, రాజ్ ప్రశాంత్, షబ్బీర్, స్నేహశ్రీ, రెడ్డీస్ ఫౌండేషన్ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

యాదగిరి సంస్మరణ సభ


బోధన్‌లో యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు

సాక్షి నెట్‌వర్క్: సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు కర్నాటి యాదగిరి ఇటీవల మృతి చెందడంతో ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో ఆయన సంస్మరణ సభను పార్టీ నాయకులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. జిల్లాలోని బడుగు, బలహీన వర్గాల కోసం శ్రీకాకుళం సాయుధ రైతాంగా పోరాట స్ఫూర్తితో ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి విప్లవ బాటను ఎంపిక చేసుకున్నాడని పేర్కొన్నారు. అనేక పోరాటాలకు ఆద్యుడిగా నిలిచారని వివరించారు.

బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా నాగ సురేశ్



నందిపేట్: మండల కేంద్రానికి చెందిన నాగ సురేశ్ బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర అధిష్టానం మంగళవారం ప్రకటన చేసింది. విద్యార్థి దశ నుంచి అనేక పోరాటాలు చేసి జిల్లా యువజన మోర్చాలో ఉపాధ్యక్షుడిగా సమర్థవంతంగా పనిచేశారు. ఈ సందర్భంగా నాగ సురేశ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో నియామకానికి సహకరించిన ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.

మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



ఆర్మూర్‌టౌన్‌: పట్టణ కేంద్రంలో స్థానిక బీజేపీ నాయకులు ప్రధాని మోదీ చిత్రపటానికి మంగళవారం క్షీరాభిషేకం చేశారు. కేంద్ర బడ్జెట్ ప్రజలకు అనుకూలంగా ఉండడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు మందుల బాలు, కలిగోట గంగాధర్, జెస్సు అనిల్, కంచెట్టి గంగాధర్, యామాద్రి భాస్కర్, నూతల శ్రీనివాస్‌రెడ్డి, పాల్కం వేణు, కలిగోట ప్రశాంత్, మందుల పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	ఏజెంట్ గై 001(తెలుగు)-11.10 రాచరికం (తెలుగు)-1.25 మహిష (తెలుగు)-4.15 డాకు మహారాజు(తెలుగు)-6.45 స్కై ఫోర్స్(హిందీ)-9.50
స్క్రీన్-2	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)-10.00, 1.00, 4.00, 7.00, 10.00
స్క్రీన్-3	మదగజరాజ(తెలుగు)-10.10 7.10 10.20, స్కై ఫోర్స్(హిందీ)-1.20, డాకు మహారాజు(తెలుగు)-4.05
స్క్రీన్-4	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) - 12.00, 3.00, 6.00, 9.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2	సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-11.00, 1.40, 4.40, 7.25, 10.00
స్క్రీన్-3	ఏజెంట్ గై 001(తెలుగు)-11.00 4.40 మదగజరాజ(తెలుగు)-1.30 ,7.30 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)-10.30, 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	మదగజరాజ(తెలుగు)-10.10 10.45 డాకు మహారాజు (తెలుగు)-1.20 7.40 - దేవా(హిందీ)-4.25
స్క్రీన్-3	దేవా(హిందీ)-10.45 7.15 10.30 మహిష(తెలుగు)-2.00 రొమాంటిక్ లైఫ్(తెలుగు)-4.30
స్క్రీన్-4	ఏజెంట్ గై001(తెలుగు)-11.15 స్కై ఫోర్స్(హిందీ)-1.30 10.25 మదగజరాజ(తెలుగు)-4.15 ప్రేమిస్తావా(తెలుగు)-7.25
లలితామహల్	మదగజరాజ (తెలుగు)
దేవి	డాకు మహారాజు(తెలుగు)
నటరాజ్	రాచరికం(తెలుగు)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	85,300	వెండి(కిలో)	98,000
22 క్యారెట్స్	78,717		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800

సంక్షిప్తం

సుదర్శన్‌రెడ్డికి మంత్రి పదవి రావాలని పూజలు

వేల్పూర్: బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి మంత్రి పదవి రావాలని వేల్పూర్ మండల కేంద్రంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, నాయకులు మంగళవారం పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బద్దం హరికిషన్‌రెడ్డి, లింబాద్రి, నీరడి మహేశ్, సురేశ్, అభి, తోపారం శీను తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్ట్

వర్ని/ బోధన్‌టౌన్‌: అసెంబ్లీలో వర్గీకరణకు అనుకూలంగా తీర్మానాలు ఇస్తే అడ్డుకుంటారన్న అనుమానంతో ఉమ్మడి వర్ని మండలం, బోధన్ పట్టణంలో మాల మహానాడు నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. మంగళవారం తెల్లవారుజామున 5 గంటలకు వర్ని, చందూర్, మోస్రా, బోధన్‌కు చెందిన మాల మహానాడు నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం సొంత పూచీ కత్తుపై విడుదల చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నందిపేట్: మండల కేంద్రంలో పలువురు బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మందమహిపాల్, నాయకులు దమ్మాయి శ్రీను, ఇసూబ్, కాంతం, చిన్నయ్య, సందీప్, మేర శ్రీను, కాల భోజన్న, నడికుడ భూమన్న, సాకలి గంగాదర్, జూల రాజేందర్ పాల్గొన్నారు.

బాధితులకు ఫోన్లు అందజేత

ఆర్మూర్‌టౌన్‌: మున్సిపల్ పరిధిలో పోగొట్టుకున్న ఫోన్లను ఎస్‌హెచ్‌వో సత్యనారాయణగౌడ్ మంగళవారం అందజేశారు. బాధితులు పోగొట్టుకున్న ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సేకరించి బాధితులకు అందజేసినట్లు ఎస్‌హెచ్‌వో పేర్కొన్నారు.

ప్రధాని దిష్టిబొమ్మ దహనం



వేల్పూర్: కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ వేల్పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం పీఎం మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం నర్సారెడ్డి, రంగు అనిల్‌గౌడ్, దామోదర్, రాజేందర్, మల్లేశ్, గంగయ్య, చరణ్, స్వరూప, ఇంద్రాగౌడ్, రాము, కిషన్, రవి, భగవాన్‌దాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.